విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 54 | volume: 1, Issue:54 | శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుంది

- అవసరమైన భద్రత ఉంటుంది...
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం...
- పారదర్శకమైన పరిపాలన అందించడానికి రాజకీయ సంకల్పం కావాలి...
- భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలన్నదే మా ఆలోచన...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...




ప్రపంచంలో అగ్రభాగాన నిలపాలన్న బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని, అవసరమైన భద్రత ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మక పబ్లిక్ ఎఫైర్స్ ఫోరమ్ ఆఫ్ఇండియా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. పారిశ్రామిక రంగంతో పాటు అన్ని రంగాల్లో ప్రగతి లక్ష్యాలపై తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఈ ఏడాది డిసెంబర్ 9 న ఆవిష్కరించబోతున్నట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. లక్ష్య సాధన దిశగా పయనిస్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. “పారదర్శకమైన పరిపాలన అందించడానికి రాజకీయ సంకల్పం కావాలి. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలన్నదే మా ఆలోచన. దేశంలోనే యువ రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పటికీ తెలంగాణకు, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉంది. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించాం. రాష్ట్రాన్ని భౌగోళికంగా మూడు ప్రాంతాలు.. కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజన చేశాం. కోర్ అర్బన్ ప్రాంతంలో కోటి మంది నివసిస్తున్నారు. కోర్ అర్బన్ ప్రాంతం సేవా రంగానికి వినియోగించాలని ఈ ప్రాంతంలోని కాలుష్య కారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నాం. సెమీ అర్బన్ ప్రాంతాన్ని తయారీ రంగం కోసం ప్రత్యేక జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించాం. తెలంగాణలో అభివృద్ధికి తగినట్లు 70 కి.మీ ఉన్న మెట్రోను 150 కి.మీ పొడిగించాలని నిర్ణయించాం. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారు.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తాం. అందుకు మూసీ నది పునరుజ్జీవంపై దృష్టి సారించాం. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నాం. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయి. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించాం. రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానత కల్పిస్తాం అన్నారు.

## ‘ఓట్ల దొంగతనం’పై ఆధారాలతో గుట్టురట్టు



దేశంలో వ్యవస్థీకృతంగా ఓట్ల తొలగింపులు, దొంగతనాలు జరుగుతున్నాయి అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియా ముందుకు వచ్చి పెద్ద బాంబు పేల్చారు. ఎన్నికల సంఘం సాక్షాత్తూ ఈ కుట్రకు రక్షణ కవచంలా వ్యవహరిస్తోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ వివరించిన ప్రకారం, కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఏకంగా 6,000కి పైగా ఓట్లను అక్రమంగా తొలగించే ప్రయత్నం జరిగింది. ఇది అనుకోకుండా బయటపడిన ఒక ఉదంతమని, ఇలాంటి ఎన్నో సంఘటనలు మిగిలి ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఎలా తొలగిస్తున్నారో ఉదాహరణతో వివరించారు. ఒక బూత్ లెవెల్ అధికారి బంధువు పేరు ఓటర్ల జాబితాలో లేకపోవడంతో విచారణ జరిపారు. రికార్డుల్లో ఆ ఓటు తొలగించడానికి దరఖాస్తు పొరుగు వ్యక్తి పేరిట నమోదు అయ్యిందని తేలింది. అయితే ఆ వ్యక్తి తానే ఆ దరఖాస్తు చేయలేదని చెప్పడంతో అసలు వ్యవహారం బయటపడిందని రాహుల్ వివరించారు. ఈ ఘటనను ఉదహరిస్తూ రాహుల్ గాంధీ, ‘ఓటు తొలగించిన వ్యక్తికీ తెలియదు, ఓటు పోగొట్టుకున్న వ్యక్తికీ తెలియదు. మధ్యలో ఉన్న గోప్యమైన శక్తులే ఈ ప్రక్రియను హైజాక్ చేస్తున్నాయి’ అని మండిపడ్డారు. బీజేపీపై, ముఖ్యంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై ఆయన నిప్పులు చెరిగారు. ‘సీఈసీ స్వయంగా ఈ కుట్రకారులకు రక్షణ కల్పిస్తున్నారని’ రాహుల్ ఆరోపించారు. ఇదే ఆరంభం మాత్రమేనని, త్వరలోనే మరింత బలమైన ఆధారాలు - తాను ‘హైడ్రోజన్ బాంబ్’ అని పిలుస్తున్న సాక్ష్యాలు బయటకు తీసుకువస్తానని రాహుల్ హెచ్చరించారు. ఈరోజు చూపించింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు నిజం త్వరలో దేశ ప్రజలకు తెలుస్తుందని ఆయన అన్నారు.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు భారీ షాక్



బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనాపై ఆ దేశ ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమె ఓటు వేయకుండా నిలువరిస్తూ, ఆమె జాతీయ గుర్తింపు కార్డు(ఎన్ఐడీ)ను లాక్ చేసినట్లు ప్రకటించింది. “విదేశాల్లో తలదాచుకుంటున్న వారు ఓటు వేయాలంటే వారి ఎన్ఐడీ కార్డు యాక్టివ్‌గా ఉండాలి. షేక్ హసీనా ఎన్ఐడీ లాక్ చేయబడింది. కాబట్టి ఆమె ఓటు వేయలేరు” అని ఆయన స్పష్టం చేశారు. కేవలం హసీనా మాత్రమే కాకుండా, ఆమె కుటుంబ సభ్యుల ఐడీ కార్డులను కూడా స్తంభింపజేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. హసీనా సోదరి షేక్ రెహానా, కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్, కుమార్తె సైమా వాజెద్ పుతుల్‌తో పాటు ఇతర దగ్గరి బంధువుల ఐడీలను కూడా బ్లాక్ చేసినట్లు సమాచారం.

## తమిళనాడులో బీజేపీకి చోటు లేదు



తమిళనాడులోకి బీజేపీని అనుమతించబోమని సీఎం స్టాలిన్ స్పష్టం అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బీజేపీని రాష్ట్రంలో అడుగుపెట్టనివ్వమని హామీ ఇచ్చారు. 2019 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో డీఎంకే పార్టీ విజయం సాధించిందని, ఇది తమ శక్తిని, ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తమ విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని నమ్మకంగా తెలిపారు. కరూర్‌లో జరిగిన డీఎంకే వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన స్టాలిన్, అన్నాదురై, పెరియార్ పుట్టినరోజులను రాష్ట్ర ప్రజలు పెద్ద పండుగలుగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి అవార్డులు ప్రదానం చేశారు. డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ, పార్లమెంటరీ గ్రూప్ నేత కనిమొళికి ‘పెరియార్ అవార్డు’ను అందజేశారు. జయలలిత మరణానంతరం ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని బీజేపీ కాపాడిందని ఎడప్పాడి పళనిస్వామి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజానికి ఆ పార్టీనే తమ ఆస్తులు, విలువలను బీజేపీకి తాకట్టు పెట్టిందని స్టాలిన్ విమర్శించారు. కొన్ని పార్టీలు డీఎంకే నుంచి పుట్టి ఇప్పుడు దానిని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. గవర్నర్‌ను డీఎంకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రేరేపించినా, తాము దానికి లొంగలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం అధికారం కోసం కాదు, తమిళనాడు గౌరవం, హక్కులు, తమిళ భాష రక్షణ కోసం అని ఆయన పునరుద్ఘాటించారు.

## తెలంగాణ సెక్రటేరియట్‌పై నో ఫ్లైయింగ్ జోన్ ఆంక్షలు



హైదరాబాద్ : తెలంగాణ సచివాలయం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయంతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో నో ఫ్లైయింగ్ జోన్ ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సచివాలయం చుట్టూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది కాంగ్రెస్ సర్కార్. సెక్రటేరియట్‌పై, దాని చుట్టూ డ్రోన్ ఎగరవేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. డ్రోన్లు ఎగరవేసి, గత ప్రభుత్వ కేసీఆర్ గుర్తులు అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్న నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యకు ఉపక్రమించినట్లు రాజకీయ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. రేవంత్ సర్కార్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఇదేనా ప్రజాపాలన అని నిలదీస్తున్నారు. గత ప్రభుత్వ అభివృద్ధిని ప్రశంసించే ప్రతి ఒక్కరిపై ఉక్కుపాదం మోపడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## పాత బస్సులకే స్పెషల్ బోర్డులు తగిలించి దోపిడీ చేస్తున్నారు

- పండగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపుపై హరీశ్ రావు తీవ్ర విమర్శ....
- ప్రత్యేక బస్సుల పేరుతో 50 శాతం అదనపు వసూళ్లు సరికాదన్న హరీశ్...
- ప్రయాణికులపై పెను భారం మోపడం దుర్మార్గమని వ్యాఖ్య...



తెలంగాణలో పండుగ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా ప్రభుత్వాన్ని విమర్శించారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పండుగలు వస్తే ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రత్యేక సర్వీసుల పేరుతో పల్లె వెలుగుతో సహా అన్ని బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయడం ప్రయాణికులపై పెనుభారం మోపడమేనని ఆయన అన్నారు. ఈ చర్యతో ప్రజల పండుగ సంతోషాన్ని ప్రభుత్వం దూరం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ప్రజాపీడనే అని పేర్కొన్నారు. అదనంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయకుండా రోజూ తిరిగే బస్సులకే ‘పండుగ స్పెషల్’ అని బోర్డులు తగిలించి ప్రజలను దోచుకోవడం దారుణమని హరీశ్ రావు ఆరోపించారు. పండుగ వేళ ప్రజలకు సంతోషం లేకుండా చేయడమేనా ప్రజా పాలన అంటే అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అని నిలదీశారు. తక్షణమే ఈ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్



- శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశం...

నగరంలో నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. అమీర్‌పేటలోని గాయత్రి కాలనీ, మాధాపూర్‌లోని అమర్ సొసైటీ, బాగ్‌లింగంపల్లి లోని శ్రీరాంనగర్‌లలో హైడ్రా కమిషనర్ పర్యటించారు. అమీర్‌పేట వద్ద కాలువల్లో పూడిక తీయడంతో సాఫీగా వరద సాగుతోందని ఇదే మాదిరి నగరంలోని అన్ని చోట్ల నీటి మునకకు మూలాలను తెలుసుకుని సమస్య పరిష్కరించాలని హైడ్రా కమిషనర్ సూచించారు. పై నుంచి భారీ మొత్తంలో వస్తున్న వరద నీరు మైత్రి వనం వెనుక ఉన్న గాయత్రినగర్‌ను ముంచెత్తుతోందని.. ఇక్కడ కూడా కాలువలలో సిల్ట్ తొలగించి వరద ముప్పు సమస్యతను తొలగించాలని అక్కడి నివాసితులు కమిషనర్‌ను కోరారు. పై నుంచి నాలాల్లో పూడిక తీసుకుని వస్తున్నామని.. ఇక్కడ కూడా పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఏవీ రంగనాథ్ హామీ ఇచ్చారు.

## నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు



**–కమిటి ఆర్గనైజింగ్ చైర్మన్ గా గుండు ముత్తయ్య గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో గత 20 సంవత్సరాలుగా గ్రామ బొడ్రాయి సెంటర్ లో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా 2025 సెప్టెంబర్ శుక్రవారం రోజున నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుర్గామాత ఉత్సా కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండు ముత్తయ్య గౌడ్ , గౌరవ అధ్యక్షులు బబ్బూరి సురేష్ గౌడ్ , ముద్దసాని ఉపేందర్ , నోముల నర్సింహ యాదవ్ , ముఖ్య సలహా దారులు గుండు మనీష్ గౌడ్ , గౌరవ సలహాదారులు కళ్లెం కృష్ణ గౌడ్ , శెట్టి గోపాల్ యాదవ్ , కోట ఆంజనేయులు , చందాదారుల కమిటి చైర్మన్ వైస్ చైర్మన్ గా రాసాల నర్సింహ యాదవ్ , జక్కుల చంద్రయ్య యాదవ్ , కమిటి అధ్యక్షులుగా బబ్బూరి సుమన్ గౌడ్ (డుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీల ఆంజనేయులు గౌడ్ , కోశాధికారి గుండు రవి గౌడ్ , ఉపాధ్యాక్షులు కోట చంద్రశేఖర్ (సీఎం) , కళ్లెం సాగర్ గౌడ్ , కోల సందీప్ (బన్నీ) , చుక్కల రామారావు యాదవ్ , కోట లక్ష్మయ్య , సహాయ కార్యదర్శులు బబ్బూరి పెద్ద సుమన్ గౌడ్ , పబ్బాల చిన్న వంశరాజ్ , కంచన పల్లి రమేష్ గౌడ్ , కోట నరేష్ , కోట చిన్న స్వామి , ప్రచార కార్యదర్శి స్వర్గం శివ , బబ్బూరి దినేష్ గౌడ్,పబ్బాల సంజీవ వంశరాజ్,ఆర్గనైజింగ్ కమిటి సభ్యులుగా కోట ఉప్పలస్వామి , నోముల భాను యాదవ్ , బబ్బూరి మురళి గౌడ్ , కమిటి సభ్యుల నిధి సేకరణ (డబ్బుల సేకరణ) కమిటి చైర్మన్ గా మాటూరి శంకర్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కంటి సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని , అందులో భాగంగా ఈ సంవత్సరం మమ్మల్ని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని , నూతన ఉత్సవ కమిటీ సభ్యులు చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొంటూ , దుర్గామాతను ప్రతిష్టించి దసరా మరుసటి రోజు నిమజ్జనం అయ్యేంతవరకు ఉత్సవ కమిటీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇబ్బందులు లేకుండా చూసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నూతన కమిటీని పూల దండలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## దుర్గామాత మండపాలకు అనుమతి తప్పనిసరి



**–కోహెడ ఎస్సై అభిలాష్...**

**మన వార్త,కోహెడ సెప్టెంబర్ 19** సిద్దిపేట జిల్లా కోహెడ మండల వ్యాప్తంగా మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని మీడియా సమావేశంలో ఎస్సై అభిలాష్ తెలిపారు. **https://policeportal.tspolice.gov.in/index.htm** లింకులో కమిటీల వివరాల నమోదు ఒక కాపీ ప్రింట్ తీసి స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకొని వారికి అనుమతులు ఇవ్వబోమన్నారు. అప్లికేషన్లలో సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ,ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రార్థన మందిరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్పీకర్ బాక్స్ లను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని స్థానిక ఎస్ వి ఎన్ పాఠశాలలో శుక్రవారం రోజు నిర్వహించిన బంగారు బతుకమ్మ వేడుకలకు ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , ఏసీబీ , పట్టణ సీఐ , ప్రజా ప్రతినిధులు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య నివాసంలో సంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టి ఘనంగా వేడుకలకు స్వాగతం పలికిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్. అనంతరం సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. తర్వాత విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారది పత్రిక విలేకరులే





**–ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్...**

**–ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుంది ఎమ్మెల్యే ఐలయ్య...**

**యదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రజలకు ప్రభుత్వానికి వారది పత్రికలేనని , నిజాయితీగా నిర్భయంతో విలేకరులు పనిచేసి సమాజంలోని కుల్లు కుతంత్రాలను వెలికి తీయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఆయన శుక్రవారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించడంలో పార్టీల కతీతంగా కృషి చేయాలని అన్నారు. మోటకొండూర్ లో విలేకరులకు కేటాయించిన ప్లాట్ల సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్ , ప్రదాన కార్యదర్శి గుర్రాల నాగరాజు , జాయింట్ సెక్రటరి సూదగాని నవీన్ గౌడ్ , సహాయ కార్యదర్శులు కోల పరుష రాములు , పుల్లె నరేష్ యాదవ్ , కోశాధికారిగా కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టికొప్పుల శ్రీనివాస్ , వివిద శాఖల అధికారులు , వివిద పార్టీల నాయకులు యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చర్మ వ్యాధి శిబిరనికి చక్కని స్పందన...



**నార్సింగి సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి )** నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక చర్మ వ్యాధి క్యాంపు నిర్వహించడం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేఖ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్ సరిత గారు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సరిత మాట్లాడుతూ దురద, తామర, చర్మ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరం లో 59 మందికి పరీక్షలు నిర్వహించారు. 11 మందిని రెఫర్ చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, డాక్టర్ వైశాలి, ఆస్పత్రి సూపెర్వైజర్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైనవారికి సన్మానం




**–శాలువాలతో సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులైన పైళ్ల లింగారెడ్డికి , ప్రభుత్వ ప్రత్యేక న్యాయమాదిగా నియమితులైన బొల్లెపల్లి కుమార్ లకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి కుమార్ లు మాట్లాడుతూ మమ్ములను ప్రభుత్వ న్యాయవాదులుగా నియమాకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి , ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు , స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి అలాగే జిల్లా పరిధిలోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ లకు పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు న్యాయ పరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి గౌడ్ , అడిషనల్ పిపి వంచ దామోదర్ రెడ్డి , న్యాయవాదులు ఎం. రాజిరెడ్డి , నక్కల మల్లేశం , నరసింహ యాదవ్ , బబ్బురి హరినాథ్ , కేశవరెడ్డి , విద్యాసాగర్ , జంగారెడ్డి , రాంమ్ రెడ్డి , జిట్ట భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు రేణుక , కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి , సిహెచ్. ఐలయ్య , బొమ్మ వెంకటేష్ , కుక్కదువ్వ కృష్ణ ముదిరాజ్ , బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి జూనియర్ కాలేజ్ కొత్త భవన నిర్మాణం ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ 20:** చుంచుపల్లి జూనియర్ కాలేజ్ నూతన భవన నిర్మాణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేనీ సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం బలమైన మౌలిక సదుపాయాలు అవసరమని, ఈ కొత్త భవనం ఆ అవసరాన్ని తీర్చగలదని పేర్కొన్నారు. ప్రాంతీయ విద్యార్థులు మంచి సదుపాయాలతో చదువుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే ని కలుసుకొని తమ అనుభవాలు, అభిప్రాయాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు కొత్త భవన నిర్మాణం జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, దీనివల్ల భవిష్యత్ తరాలకు మంచి విద్యా వాతావరణం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా కొరతను నివారించాలి



**మన వార్త సెప్టెంబర్ 19(కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** సూర్యాపేట జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం పై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలోఉన్నబిజెపిఎంపీలు,ఎమ్మెల్యేలురైతులకుసరిపడాయూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారనివిమర్శించారు. సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికిపంపారాపంపినప్రతిపాదనలకుఅనుగుణంగా ప్రభుత్వం యూరియాను జిల్లాకు కేటాయించిందా? ప్రభుత్వం యూరియాను జిల్లాకు సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యూరియాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారని, పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక నెల 15 రోజులకుయూరియా వస్తే రైతులకుఏమిఉపయోగం ఉంటుందని అన్నారు. యూరియాను పిఎసిఎస్ ల ద్వారా కాకుండా ప్రయివేట్ దుకాణాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని,గోదాములలో యూరియా ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోపిడీ చేసే విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని,సమయానికియూరియానుఅందించకపోవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన,పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు సాగుకు అనుగుణంగా యూరియాను పంపిణి చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**–విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి...**

**–విధ్యార్థులతో కలిసి బోజనం చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఏలోతుకుంట మోడల్ స్కూల్ ను శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్కూల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. అయితే విద్యార్థులు తమకు రవాణా సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యేను కోరగా.. ఆయన వెంటనే ఉదయం సాయంత్రం వలిగొండ నుండి మోడల్ స్కూల్ కు బస్సు నడపాలని డిపో మెనేజర్ కు చరవాణి ద్వారా మాట్లాడారు. స్కూల్ కి కిచెన్ షెడ్ , కంప్యూటర్ రూంకు కిటికీలు , బాలురుకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు , టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థుల సౌకర్యార్థం వెంటనే సమస్యలను పరిశ్కరిస్తామని హామి ఇచ్చారు. అనంతరం స్కూల్ విధ్యార్థులతో కలిసి సమపత్తి బోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రతి నిధులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పట్టుబట్టలు యాటను అందజేసిన ప్రభుత్వ విప్

**–పాలు పొంగించిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసి వంటగదిలో పాలు పొంగించారు. కొర్టూరి లక్ష్మీ అశోక్ లబ్ధిదారుల యొక్క ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసి వారికి ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలు యట పోతును బహుమతి గా అందజేయడం జరిగింది. ఈ దసరా పండుగలోపు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహ ప్రవేశం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పట్టుబట్టలు అందజేసిన ప్రభుత్వ విప్



**-పాలు పొంగించిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసి వంటగదిలో పాలు పొంగించారు. కొర్టూరి లక్ష్మీ అశోక్ లబ్ధిదారుల యొక్క ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసి వారికి ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలు యట పోతును బహుమతి గా అందజేయడం జరిగింది. ఈ దసరా పండుగలోపు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహ ప్రవేశం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ 75 జన్మదినం సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం

**గంభీరావుపేట. సెప్టెంబర్ 19 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా వెంకటాద్రి చెరువు కట్ట బతుకమ్మ ఘాటు వద్ద గల పురాతన ఆంజనేయ స్వామి గుడి వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సేవ పక్షం కన్వీనర్ పత్తి స్వామి మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ కోక్ కన్వీనర్లు ఎలేందర్ శ్రీనివాస్ చారి నాయకులు సర్వోత్తమ్ కిషన్ రావు దేవరాజు దేవేందర్ నాయక్ నవీన్ రాజేష్ నరేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సి ఎస్ ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుక



**గంభీరావుపేట సెప్టెంబర్ 19 మన వార్త ప్రతినిధి** మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పార్లమెంట్ పరిధిలో 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 26 మంది విద్యార్థినీ విద్యార్థులకు హెచ్ఎం వెంకట్ నర్సింగారావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సైకిళ్లు పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ అనంతరం మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ అన్న కి విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతను రిటర్న్ గిఫ్ట్ గా ఇచ్చి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో విద్యార్థుల వారి తల్లిదండ్రులు సైకిళ్లు పంపిణీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఏలేందర్ సర్వోత్తమ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పత్యం ఆంజనేయులు బూత్ అధ్యక్షులు రాజం నాగరాజు రెడ్డి సందీప్ రెడ్డి సీనియర్ నాయకులు రామ్ రెడ్డి ఆంజనేయులు మణిదీప్ రెడ్డి గాండ్ల ఆంజనేయులు రాజ మల్లయ్య మధు దేవరాజు రాజు దేవరాజు దేవేందర్ నాయక్ నరేష్ నవీన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-19 ( మన వార్త ప్రతినిధి )** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు రాధాబాయి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సంవత్సర విద్యార్థులకు అవగాహన సదస్సు



**గంభీరావుపేట సెప్టెంబర్ 19 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దోస్త్ ద్వారా మొదటి సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట కళాశాలను ఎంచుకున్నందుకు విద్యార్థినీ విద్యార్థులకు స్వాగతం పలికారు. అలాగే కళాశాలలో ఉన్న సకల సౌకర్యాల గురించి, మొదటి సంవత్సరంలో ఉండే సెమిస్టర్ విధానాన్ని, వాటిలో ఉండే క్రిడిట్స్ విధానాల గురించి సవివరంగా తెలుపుతూ, ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు అపార్, ) ఏపీపీ ఏ ఆర్. మరియు టాస్క్ టి ఎస్ కే. లను రిజిస్ట్రేషన్ చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కళాశాలలో ఉన్న వివిధ కమిటీ కోఆర్డినేటర్లు వాటి విభాగాల గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్, ఐ కు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్ ఎస్ ఎస్ పిఓ పాక ధర్మపురి, టి ఏ ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్ కుమార్, కోఆర్డినేటర్ వాణి, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆది విష్ణు, డాక్టర్ కేవీ బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్, సుచరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మహేష్, శైలజ, జగన్నాథం, భార్గవి, దీపిక, రమ్య, రవీందర్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అటవీ భూములను కాపాడేదెవరు..!

**నార్సింగి సెప్టెంబర్ 19(మన వార్త ప్రతినిధి)** నార్సింగి తహసిల్దార్ కార్యాలయం నిర్లక్ష్యం వల్ల విలువైన అటవీ భూవ ులు అన్యాక్రాంతం అవుతున్నాయి. గతంలో అప్పటి తహశీల్దార్ భీం రావు పల్లి లో సర్వే నంబర్ 108 లో గల 1.16 ఎకరాల అటవీ శాఖ భూమిని ఒక్కరికి 14 గుంటల చొప్పున నలుగురి పేరున పట్టా పాస్ పుస్తకాలు జారీ చేశారు. విషయం తెలుసుకున్న అప్పటి రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్.ఆర్.ఓ) విద్యాసాగర్ సర్వే నం 108 లో గల 1.16 భూమి అటవీ శాఖ భూమి అని అట్టి భూమి రిజిస్ట్రేషన్ ను నిలిపివేయాలని తహశీల్దార్ కార్యాలయానికి 17/07/2023 న పత్రాన్ని సమర్పించారు. ఆ పత్రంలో ఎఫ్.ఆర్.ఓ పలు విషయాలు తెలుపుతూ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కోరారు. ఆ పత్రం లోని అంశాల ప్రకారం సర్వే నం 108 లో ఉన్నది ఇబ్రహీం పూర్ రిజర్వడ్ ఫారెస్ట్ లోని అటవీ భూమి అని, దానిని ఏపీ హైదరాబాద్ గెజిట్ నం 44 లో సెక్షన్ 1, ఏపీ ఫారెస్ట్ యాక్ట్ 1967 తేదీ 30 వ మెహెర్ 1352 ఫస్లీ తో పాటు జిల్లా గెజిట్ నం 103/1033 తేదీ 14 వ మెహెర్ 53 ఫస్లీ సూచిస్తూ ప్రచురించారని పేర్కొన్నారు. రిజర్వ్ చేసిన అటవీ బ్లాక్ భీం రావు పల్లి, డీ ధర్మారం, రాంపూర్, ఇబ్రహీంపూర్, వల్లూరు, కిష్టాపూర్, బోనాల, గోవిందాపూర్ గ్రామాలు ఉన్నాయని తెలిపారు. 108 సర్వే నం లో గల పూర్తి 1.16 ఎకరాల భూమి పూర్తిగా ఇబ్రహీంపూర్ అభయారణ్యం కు చెందినవని, ఆ విషయాన్ని ప్రొహిబిటరీ ఆర్డర్ బుక్ (పీ ఓ బీ) చేర్చామని, అందువల్ల దాని లో పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడానికి తహసీల్దార్ కు ఎలాంటి హక్కులు లేవని, అలా చేయడం చట్ట ఉల్లంఘన అని తెలిపారు. కావున, తక్షణమే ఆ భూమి లో చేసిన రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. వివరాలు తెలుసుకున్న అప్పటి తహశీల్దార్ సంభందిత భూమి రిజిస్ట్రేషన్ పూర్తి అయిన రెండు రిజిస్ట్రేషన్ ల మినహా మిగతా భూమి రిజిస్ట్రేషన్ ను నిలిపివేశారు. అనంతరం వారు ఆ అటవీ భూమి లో వ్యవసాయం చేయడానికి పూనుకోగా అటవీ అధికారులు వారిని అటవీ భూమి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, కబ్జా చేయడం చట్ట విరుద్ధమని నిలువరించారు. ఆ భూమి తమ పేరున రిజిస్ట్రేషన్ ఉందని, అది తమకే కావాలని వారు అప్పట్లో కేసు వేయగా ఆ కేసు ఇంకా కోర్టులో విచారణ ఉంది. ఇదిలా ఉండగా అప్పటి తహశీల్దార్ బదిలీ జరిగి మరో తహసీల్దార్ వచ్చారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిన, ఇంకా రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నించిన అటవీ శాఖ భూములను నూతన తహశీల్దార్ వద్ద సదరు వ్యక్తులు మళ్ళీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం ప్రయత్నించగా, సంభందిత సర్వే నం పై విచారణ జరిపి అది అటవీ శాఖ భూమి అని తెలుసుకుని ఆ తహశీల్దార్ రిజిస్ట్రేషన్ చేయలేదు. సర్వే నం 108 భూమి రిజిస్ట్రేషన్ చేయడం వాస్తవమే, దరఖాస్తు దారులు ఆ భూమి కి సంభందించిన సరైన దస్తావేజులు సమర్పించారు. ఇనాం భూములను పట్టా భూములుగా మార్చిన లింక్ దస్తావేజులు ఇచ్చారు, పట్టా పుస్తకం ను పరిశీలించి దాని ప్రకారం రిజిస్ట్రేషన్ చేసాము. అనంతరం అటవీ అధికారులు అభ్యంతరం తెలుపడం తో మిగతా భూమి రిజిస్ట్రేషన్ ను నిలిపి వేశాం. అటవీ అధికారులను గెజిట్ ఇవ్వాలని అడిగినా వారు ఇవ్వడం లేదు. గెజిట్ లో ఒక వేళ ఆ భూమి అటవీ భూమి అని ఉంటే మేము ఆ భూమి రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తాము. అని వివరణ ఇచ్చారు

## అల్వాల్ లయోలా డిగ్రీ కాలేజ్ లో మిల్లెట్ ఫెస్టివల్ ఫర్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఘనంగా నిర్వహణ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 19 మన వార్త** :అల్వాల్ లోని లయోలా డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో మహిళా సాధికారతకు తోడ్పడే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మిల్లెట్ ఫెస్టివల్ ఫర్ ఉమెన్ ఎంపవర్మెంట్ అనే ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు సీతక్క, మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి,న్యూట్రి హబ్ ఐకార్-ఐఐఎంఆర్ సీఈఓ మరియు డైరెక్టర్ డా. జాన్సన్ స్టాండ్లీ ముఖ్య అతిథులుగా హాజరై, తమ సందేశాలతో కార్యక్రమానికి విశేషంగా మేళవించారు. ఈ సందర్భంగా, మిల్లెట్ల పోషక విలువలపై అవగాహన పెంపుదల, ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతపై ప్రత్యేకంగా చర్చించబడింది. మిల్లెట్ ప్రదర్శన స్టాల్స్, అవగాహన సెషన్లు, మరియు మహిళా ఔత్సాహికుల అభివృద్ధిపై దృష్టి సారించిన ఈ వేడుక, విద్యార్థులు మరియు స్థానికుల నుండి విశేష స్పందన పొందింది. కార్యక్రమంలో లయోలా కాలేజ్ కరస్పాండెంట్ ఫ్రాన్సిస్ జేవియర్, వైస్ చైర్మన్ ఫాదర్ అమర్ రావు, ప్రిన్సిపల్ ఫాదర్ డాక్టర్ ఎన్.బి.బాబు, నిర్వాహకులు డాక్టర్ భవాని, అలాగే కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు, మిల్లెట్ స్టాల్స్ నిర్వాహకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం విద్యార్థులచే సాధన చేయించాలి



**-పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా శ్రద్ధ తీసుకోవాలి...**
**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్..**
**-కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ**

**కోనరావుపేట, సెప్టెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి)** పాఠశాలలోని విద్యార్థులకు ప్రతినిత్యం చదవడం, రాయడం సాధన చేయించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గది, అటల్ టింకరింగ్, తదితర ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ప్రశ్నలు సంధించి, సమాధానాలు రాబట్టారు. మెరుగైన రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట : జమ్మికుంట మోత్కులగుడెం గ్రామానికి చెందిన మున్నూరుకాపు ముద్దుబిడ్డలైన ఏబూషి శ్రీనివాస్, ఏభూషి సతీష్ కుమార్, ఉడుగుల సంపత్ లకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు వచ్చినందుకు గాను పొనగంటి రవి కుమార్ (పీజేఆర్) ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు కుల బంధువులు మాట్లాడుతూ మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి మంచి ఆణిముత్యాలుగా తయారైనటువంటి వీరికి ఇంకా అనేకమంది ఆణిముత్యాలు తయారు చేయాలని అప్పుడే సమాజంలో అంటరానితనం పోతుందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడెం జనార్ధన్, ఏభూషి కౌశిక్, ఆకుల రాజేందర్, కొలకానిరాజు,సందా మహేందర్,పొన్నగంటి సందీప్,పంతటి అరవింద్, ఆకుల పోచయ్య, మహేందర్,పొనగంటి సతీష్, రాజు,సీరియల విజయ్,ఏభూషి అజయ్,శెట్టి రాజు, పొనగంటి ప్రభాకర్,పొనగంటి శంకర్,సతీష్, సంపత్, స్వామి,ఉదయ్ భాస్కర్, సంపత్, అరుణ్,గణేష్,ఆకుల రాజు కుల బాంధవులు పాల్గొన్నారు.

## మచ్చబొల్లారం డివిజన్‌లో చెట్ల కొమ్మల సమస్య పరిష్కారం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 19 మన వార్త** : మచ్చబొల్లారం 133వ డివిజన్ తుర్కపల్లి బొల్లారం పరిధిలోని ఏఆర్కే హెూమ్స్, వీబీ సిటీ సమీప రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు చాలా రోజులుగా తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెలిమెల మహేష్ స్థానికుల అభ్యర్థన మేరకు చర్యలు తీసుకున్నారు. ఆయన ఈ సమస్యను నేరుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో సమస్య పరిష్కారం అయ్యింది. ఈ సందర్భంగా ఏఆర్కే హెూమ్స్ అధ్యక్షులు వెంకట్ స్వామి, వీబీ సిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించి మాకు ఊరటనిచ్చిన ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

# మృతి చెందిన కుటుంబానికి పరామర్శ..



**జమ్మికుంట/హుజురాబాద్, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** శుక్రవారం రోజు హుజురాబాద్ మండల శాలపల్లె ఇంద్రనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి రాకేష్ తల్లి మారేపల్లి రాజమ్మ మరణ వార్త తెలుసుకొని వెళ్లి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.దయాకర్ మాట్లాడుతూ రాకేష్ ధైర్యం కోల్పోకుండా మనోధైర్యం గా ఉండాలి అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసపల్లి ఓదెలు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు అరకుటి విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పండుగ సీజన్ లో సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మన వార్త సెప్టెంబర్ 19 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** పండుగ సీజన్ లో సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ఆఫర్లతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తారని, వారి పట్ల మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దని,తెలియని లింకులను క్లిక్ చేయవద్దని ఆయన తెలిపారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# పాఠశాల మరమ్మతుల పనులు వేగవంతం చేయాలి

**-తహసిల్దార్ మాలతి...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 19 (మన వార్త ప్రతినిధి )**

పాఠశాల పునర్నిర్మాణ మరమ్మత్తుల పనులను వేఘవంతం చేయాలని తహసిల్దార్ మాలతి అన్నారు. శుక్రవారం చిన్న శంకరంపేట మండలంలోని శాలిపేట హైస్కూల్ సందర్శించి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన మరమ్మతు పనులు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల స్థితిగతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మోదీ బర్త్‌డే ఫ్లెక్సీ చింపివేత.. పోలీసులకు బిజెపి ఫిర్యాదు




**వేములవాడ సెప్టెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి )** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. కోరుట్ల బస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని బ్లేడ్‌తో ఉద్దేశపూర్వకంగా చింపివేయడంతో బిజెపి కార్యకర్తల్లో ఆగ్రహం వ్యక్తమైంది.ఈ ఘటనపై పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగుజాడల్లో శాంతియుతంగా పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తున్న తరుణంలో చేతకాని వెధవలు రాజకీయంగా ఎదుర్కోలేక చిల్లర పనులకు పాల్పడుతున్నారనీ మీ ఆగడాలను ప్రజలు గ్రహిస్తున్నారని..మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే తీవ్రంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.ఫిర్యాదులో పిన్నింటి హనుమాన్లు, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, రేగుల రాజు, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్, కోలా మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మరమ్మతుల పనులు వేగవంతం చేయాలి



**-తహసిల్దార్ మాలతి..**

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 19 (మన వార్త ప్రతినిధి )**

పాఠశాల పునర్నిర్మాణ మరమ్మత్తుల పనులను వేఘవంతం చేయాలని తహసిల్దార్ మాలతి అన్నారు. శుక్రవారం చిన్న శంకరంపేట మండలంలోని శాలిపేట హైస్కూల్ సందర్శించి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన మరమ్మతు పనులు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల స్థితిగతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కౌకూర్ మస్తాన్ బాబా దర్గాలో సాందల్-ఎ-ముబారక్ వేడుక



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 19 మన వార్త :** కౌకూర్ మస్తాన్ బాబా దర్గా ప్రాంగణంలో సాందల్-ఎ-ముబారక్ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దర్గాను సందర్శించి, చాదర్ సమర్పించి, మస్తాన్ బాబా ఆశీర్వాదాలు పొందారు.వారి సందర్శన సందర్భంగా దర్గా వద్ద భక్తులు, స్థానిక ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. పవిత్ర వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో విశేష భక్తి శ్రద్ధలు కనబరిచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ లీడర్, అల్వాల్ సర్కిల్ సామాజిక సేవకుడు తుడిమెల్ల మల్లికార్జున్ కూడా పాల్గొని, అందరితో కలసి దర్గా ఉత్సవాన్ని ప్రత్యేకంగా చేశారు.

# ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించాలి



**-ఎంపీడీవో దామోదర్...**

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 19**

(మన వార్త ప్రతినిధి) ప్రతి ఒక్కరు స్వచ్ఛతను పాటించాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఈవో ప్రదీప్ తో కలిసి వీధులను సందర్శించారు. పలు ఇండ్ల వద్ద పాత కుండీలు, పాత టైర్లను తొలగించారు. స్వచ్ఛతపై ప్రజలకు పలు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు.

# వేములవాడ పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 19 ( మన వార్త ప్రతినిధి)** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 1వ వార్డు పరిధిలోని ప్రైమరీ స్కూల్ ఆవరణలో శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, “ప్రధాని పుట్టినరోజును గాంధీ అడుగుజాడల్లో జరుపుకోవాలని పిలుపునివ్వడంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా కొనసాగి, భారత దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలా కృష్ణస్వామి, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హ్యాన్మండ్లు, బిళ్ళ కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, కొన్నాల రఘుపతి, దాసరపు నాగరాజు, రేగుల రాజ్ కుమార్, మల్లేశం యాదవ్, నేరెళ్ల సాయి, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం చందంపేట వంతెనపై భారీ వర్షంతో వరద ఉధృతి- రాకపోకలకు అంతరాయం



**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 19** (మన వార్త ప్రతినిధి ) గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. చిన్న శంకరంపేట మండలంలోని చందంపేట రుద్రారం రహదారి కల్వర్టు వంతనపై భారీగా వరద నీరు ఉదృతంగా ప్రవహించింది. దీంతో ఇరు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. శుక్రవారం ఎంపీడీవో దామోదర్ కల్వర్టుపై వరద ఉధృతిని పరిశీలించారు. వరద నీరు ఉదృతంగా ప్రవహించడంతో ఇరువైపులా ప్రజలు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారీ వర్షాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మిర్జాపల్లి తండాకు వెళ్లే రోడ్డు భారీ వర్షం నేపథ్యంలో ప్రమాదకరంగా పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో తండవాసులకు రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎంపీడీవో సందర్శించి ప్రమాదకరంగా ఏర్పడిన గొయ్యిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరంగా ఏర్పడిన గొయ్యిని పూడ్చివేసి రాకపోకలు సాగేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు పద్మ, జ్యోతి, ఉన్నారు.

# చెరువు కట్టపై శుభ్రపరచిన మున్సిపల్ సిబ్బంది



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్రజలకు అవగాహన, మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తను తొలగింపు కార్యక్రమం నిర్వహించగా శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని నాయిని చెరువు కట్టపై పెరిగిన గడ్డి, ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ నేను సైతం స్వచ్ఛత వైపు అంటూ నాయిని చెరువు ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువులను, గడ్డిని తొలగించామని అన్నారు. ప్రజలు, యువకులు తమ చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత వైపు అడుగులు వేసే సమయం ఇదని ప్రజలు స్వచ్ఛత కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, జునియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ అనిల్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందం, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ తో పాటు బిల్ కలెక్టర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# చేగుంట పి ఏ సి ఎస్ చైర్మన్ ను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**చేగుంట సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలో మాజీ సొసైటీ చైర్మన్ సొసైటీ సీనియర్ సభ్యులు అయిత రఘురాములు మరోసారి రాష్ట్ర ప్రభుత్వం నూతన చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నియామకం చేసిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని, రైతులకు సరైన సమయానికి ఎరువులు విత్తనాలను అందించే విధంగా కృషి చేయాలని, పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు అందించాలని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,పి శంకర్, హాస్టల్ వార్డెన్ రమేష్, వంజరి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అయిత వెంకటలక్ష్మి, కటికే హరి శంకర్, సీఈవో సందీప్, గౌడ సంఘ నాయకులు బాలరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**చేగుంట సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి)** స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొకో, వాలీబాల్, కబడ్డీ ఆటలలో బాల, బాలికల విభాగంలో అండర్ విభాగం17, అండర్ 14 విభాగం లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా క్రీడల్లో రాణించాలని, చేగుంట మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, చందాయిపేట ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు శారద, మంజులత, శంకర్, నరేష్, దిలీప్,రజిత, మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు మనోహర్ రావు, వెంకటేష్, నరసింహారావు, మనిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ మేదో మదన సమావేశానికి తరలివెళ్లిన బీసీ నాయకులు

**కరీంనగర్, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**వరంగల్ లో జరిగే బీసీల రాజకీయ మేదో మదన సమావేశానికి బయలుదేరిన బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు.బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై భవిష్యత్తు కార్యాచరణ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా దసరా పండుగ తరువాత భువనగిరిలో లక్షలాది మందితో నిర్వహించబోయే నవంబర్ 9న జరిగే బహిరంగ సభ బీసీల యుద్ధభేరి ని విజయవంతం చేయడానికి మరియు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజకీయ కార్యాచరణ బీసీ ఉద్యమ నిర్మాణ గ్రామ పట్టణ మండల మరియు నియోజకవర్గాల కమిటీల పట్టిష్ట పరచడం బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి బీసీ విద్యార్థి యువజన ఉపాధ్యాయ ఉద్యోగ మహిళ మేధావుల కళాకారుల సంఘాల రాష్ట్రస్థాయి సభలు సమావేశాన్ని నిర్వహించడం బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రం ఎజెండా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, పురుషోత్తం , ఆశిష్ గౌడ్ , శ్రీనివాస్, రవీందర్ , హుజురాబాద్ మహిళ అధ్యక్షురాలు పల్లబోయిన తిరుమల, జోలపురం శ్రావణి, తనుగుల సుమలత, ఆకుల తిరుమల మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# యాజమాన్యం మొండి వైఖరిపై ఎఐటియుసి ధర్నా

**-సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం గుర్తింపు సంఘం హెచ్చరిక...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19 (మనవార్త ప్రతినిధి):** కొత్తగూడెం జిఎం కార్యాలయం ఎదుట గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం భారీఎత్తున ధర్నా, ముట్టడి కార్యక్రమం జరిగింది. బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు నేతృత్వంలో జిఎం షాలెం రాజుకు ఎ ా ు ఎ ా ు ు ం ా ం డ ం సమర్పించారు. అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు. సి యండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికుల కోసం ఒప్పుకున్న డిమాండ్లపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35% లాభాలను కార్మికులకు కేటాయించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునివ్వకుండా తాము వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు. ఈ ధర్నాలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్, పిట్ కార్యదర్శులు, సీనియర్ నాయకులు, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



**సెప్టెంబర్ 19 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం నర్సంపల్లి గ్రామానికి చెందిన విజయకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న వంగూరు 108 వాహన సిబ్బంది పైలెట్ శ్రీశైలం, ఈ.ఎం.టి. మౌనిక, ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికం అవ్వడంతో సాధారణ కాన్పు చేయగా, విజయకు పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రథమ చికిత్స అనంతరం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా తల్లి బిడ్డ సురక్షితంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కుటుంబ సభ్యులు మరియు వైద్య సిబ్బంది 108 సిబ్బందిని అభినందించారు.

## కేఆర్ఆర్ కళాశాల విద్యార్థులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు ఎంపిక



**మన వార్త సెప్టెంబర్ 19 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** కోదాడ లోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ తమ విద్యార్థులు రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డ్రాయింగ్ పోటీలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారత సాంస్కృతిక , పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియం వారు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలను శుక్రవారం రోజు యాదగిరిగుట్ట ఎస్. ఎల్.ఎన్.ఎస్. ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను ఇటువంటి చిత్రలేఖన పోటీలు వెలికి తీస్తాయని ఆలేరు శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య అన్నారు. వికసిత్ భారత్ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను , సర్టిఫికెట్లను ఆయన విద్యార్థులకు అందించి ఆశీర్వదించారు. "వికసిత్ భారత్ కే రంగ్ , కళా కే సంగ్ " అనే అంశం పైన జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కావలసిన డ్రాయింగ్ షీట్లు , రంగులు నిర్వాహకులు అందించి భోజన వసతిని కల్పించారు. పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ. 10000/- , రెండవ బహుమతి 5000/- , మూడవ బహుమతి 2500/- , ప్రోత్సాహం కింద ప్రతి విద్యార్థికి రూ. 100/- చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసీల్దార్ డి.గణేష్ , మండల విద్యాధికారి కె.శరత్ యామిని , సి.ఎం.ఓ. పెసరు లింగారెడ్డి , సాలార్ జంగ్ మ్యూజియం క్యూరేటర్లు ఆర్.బి. నాయక్ , జి.కుసుమ్ , రమణ కుమారి , ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం...



**చేవెళ్ల :సెప్టెంబర్ 19మన వార్త ప్రతినిధి.**

చేవెళ్ల మండలం లోని మల్కాపూర్ గ్రామంలో ఎంపీ నిధులు ఐదు లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం ప్రారంభించడం జరిగింధి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సీనియర్ జర్నలిస్టు కర్రె ప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**చేగుంట సెప్టెంబర్ 19( మనం వార్త ప్రతినిధి)** చేగుంట సీనియర్ జర్నలిస్ట కర్రె ప్రకాష్ మరణించన్నందున వారి కుటుంబానికి ఈరోజు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరమశించడం జరిగినది. తను మాట్లాడుతూ జర్నలిస్టుగా చాలా సేవలు అందించినాడు బ్రతికుంటే మరెన్నో సేవలు అందించేవాడు చనిపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, వంజరి శ్రీనివాస్, అయిత రఘు రాములు, పి శంకర్, హాస్టల్ వార్డెన్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య...

**చేగుంట సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి)** చేగుంట మండలం పోలం పల్లి గ్రామానికి చెందిన కొండి లక్ష్మి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరికి తెలిసిందే కొండి లక్ష్మి ఆత్మహత్యకు కారణమైన పంచాయతీ కార్యదర్శి స్రవంతి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడంతో నేడు పొలంపల్లి గ్రామానికి ఎస్సీ ఎస్టీ చైర్మన్ కమిషన్ బకీ వెంకటయ్య చేరుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి విచారించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో ఉద్యోగాలు చేసుకోవాలని స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ఎస్సీ ఎస్టీ వారిని చిన్నచూపు చూడడం చాలా బాధాకరమని ఆయన అన్నారు పంచాయతీ కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి ఇవ్వాల్సిన 4 లక్షల 25 రూపాయలు వెంటనే అంది ఇవ్వాలని ఆయన ఆదేశించారు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పరిధిలో మాత్రమే విధులు నిర్వహించాలని విధులను దుర్వినియోగం చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు జిల్లా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి నివేదిక పంపాలని తెలిపారు, మృతురాలి కుటుంబానికి ఏదైతే ఎకరం పొలం ఇస్తామని చెప్పారో అది వెంటనే వారికి ఇవ్వాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్, సిఐ వెంకట రాజా గౌడ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎస్సై చేతన్య కుమార్ రెడ్డి, ఎంపీఓ నరేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు కొండి స్వామి, బాల్ రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం...




**నిజాంపేట సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆర్వీఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్వీఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, ఇలాంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి కృషి చేసిన నిజాంపేట ప్రెస్ క్లబ్ టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎం హాస్పిటల్ డాక్టర్లు గ్రీష్మిక, తేజస్విని, భూమిక, గీతాంజలి, ప్రముఖ సంఘ సేవకులు గట్టు ప్రశాంత్, జర్నలిస్ట్ సభ్యులు బండారి చంద్రయ్య, సంజీవ్, చంద్రకాంత్ గౌడ్, భైరవరెడ్డి, బండారి సిద్ధ రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, వినోద్ నాయక్, ఎల్లంయాదవ్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ నాయిని లక్ష్మణ్, బట్ట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించిన ఎంపిడిఓ



**నిజాంపేట సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో శుక్రవారం మండల ఎంపిడిఓ రాజిరెడ్డి నగరం గ్రామంలో గల ఎంపీపీఎస్ స్కూల్ లో "మా"కే నామ్ పర్ ఏక్ పెడ్ (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమము లో పాల్గొని మొక్కలు నాటారు. అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించారు, అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశము ఏర్పాటు చేసుకుని త్వరగా ఇండ్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, హౌసింగ్ ఏఈ సంధ్య, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన, స్రవంతి, గోపి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జడ్పీ సీఈవో ఎల్లయ్య



**నిజాంపేట సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం జడ్పీ సీఈఓ ఎల్లయ్య సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు వరంలాంటిదన్నారు. సొంత స్థలంలో ఇంటిని కట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని విడుతల వారీగా రూ. 5 లక్షల సాయం పొందాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో గ్రామసభ నిర్వహించిన అధికారులు



**నిజాంపేట సెప్టెంబర్ 19 ( మనం వార్త ప్రతినిధి )** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ప్రేమ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామంలో చేసిన పనులు, వాటి వివరాలను చదివి వినిపించారు. ప్రభుత్వ నిధులు సకాలంలో రాకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తిచేస్తామని గ్రామ కార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కైలాస్, దయాకర్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్, సిద్ధ రాములు, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు శ్రీసీతారాముల దర్శనం



**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 19: ( టి. ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం) మన వార్త ప్రతినిధి.** రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు శుక్రవారం కుటుంబ సమేతంగా భద్రాద్రి శ్రీసీతారామ చంద్రస్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వారికి ప్రసాదాన్ని అందజేశారు. ఉద్యోగులు ఒక తాటిపై నిలబడి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలో ప్రభుత్వంచే ఉద్యోగస్తులకు ఆశాజనక వార్త రానుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఆలయ ఉద్యోగుల ఆతిథ్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ డివిజన్ అధ్యక్షుడు డెక్క నరసింహారావు, కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు, నరసింహారావు ప్రసాద్, పలువురు ఉద్యోగులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించాలి



**-ఉత్తమ పోలీసులకు సేవా పతకాలు అందజేసిన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపిఎస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రాచకొండ పోలీస్ కమీషనరేట్ నేరేడ్మెట్ లో శుక్రవారం రోజు రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ చేతులమీదుగా పోలీస్ సేవా పతకాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సేవా పతకాలను అందుకున్న వారిని సిపి అభినందించారు. అనంతరం వారితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అసామాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పతకాల ద్వారా గుర్తిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం 2025 , తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ (జూన్ 2 , 2025) సందర్భంగా పథకాలు వచ్చిన వారికి ఉత్తమ సేవ , సేవ పథకాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగా రాచకొండ కమీషనరేట్ పరిధిలో 65 మంది పోలీసు సిబ్బందికి పతకాలు అందచేశామన్నారు. వీరిలో కానిస్టేబుల్ నుంచి అడిషనల్ డీసీపీ ర్యాంక్ వరకూ ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం , అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడం ఆనందదాయకమని , ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం , మంచి ప్రతిభ కనబరిచి , ప్రజలకు పోలీసు వారి సేవలను అందించాలని , అదే విధంగా పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా బాగా పనిచేసి ప్రజలకు మెరుగైనా సేవలు అందించి ప్రభుత్వం నుంచి మరిన్ని పతకాలు సాధించాలన్నారు. అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలను అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం భువనగిరి ఏసిపిగా పని చేస్తున్న రాహుల్ రెడ్డి ఐపిఎస్ కి అడిషనల్ ఎస్పీ ప్రమోషన్ రావడంతో సిపి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిపి మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్ , ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ , భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్ , మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి , డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు , డీసీపీ అడ్మిన్ ఇందిరా , ఎస్వోటి డీసీపీ రమణ రెడ్డి , ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి , ట్రాఫిక్ ట్రాఫిక్ డీసీపీ %-%1 మనోహర్ , ట్రాఫిక్ డీసీపీ - 2 శ్రీనివాసులు , డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి , డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యాంసుందర్ , అడిషనల్ డీసీపీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెమీ స్కిల్డ్ కార్మికులుగా గుర్తించాలని డీఈ కి వినతి



**జహీరాబాద్, సెప్టెంబర్ 19 (మన వార్త):** విద్యుత్తు శాఖ ద్వారా ఇంటింటికి తిరిగి స్పాట్ బిల్లింగ్ లో విధులు నిర్వహిస్తున్న వారిని టీజీఎస్పీడిసిఎల్ దక్షిణ విభాగం సెమీ స్కిల్డ్ కార్మికులుగా గుర్తించాలని జహీరాబాద్ విద్యుత్తు డిఈఈ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం ఇచ్చారు. గత 20 ఏళ్లుగా ఫీస్ రేట్ బేసిస్ పై టీజీఎస్పీడీసీఎల్ లో పని చేస్తున్న 1,300 మంది స్పాట్ బిల్లింగ్ కార్మికులకు పల్లెల్లో 5 వేల రూపాయలు, పట్టణాల్లో 7 వేల రూపాయలు చెల్లిస్తున్నారని, చాలీ చాలని జీతాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీజీఎన్పీడీసీఎల్ (ఉత్తర విభాగం) బిల్లింగ్ కార్మికులను సెమీ స్కిల్డ్ కార్మికులుగా గుర్తించి ఆర్డర్ కాపీలను అంద జేసిందన్నారు. ఒకే రాష్ట్రంలో పని చేస్తున్న కార్మికులకు ఒకే విధమైన విధానం లేక పోవడం సమంజసం కాదన్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి బిల్లింగ్ కార్మికులకు ఆర్డర్ కాపీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మహమ్మద్ ఫిరోజ్, మోహన్, సంజు, నర్సింలు, కళ్యాణ్, అక్రమ్ అలీ, రాజు, జాఫర్, ధనరాజ్, కృపాకర్, ఫిరోజ్ తదితరులు ఉన్నారు.

## ముహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ షా జాతర ఉత్సవాలు..



**జహీరాబాద్, సెప్టెంబర్ 19 (మన వార్త):** హజ్రత్ సూఫీ అల్ హాజ్ మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ షా కమలియా శిలాని ఛిస్తి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. 27 రబిల్ అవ్వల్ 1446 హిజ్రీ, 20 సెప్టెంబర్ 2025 శనివారం 33 ఉర్సు షరీఫ్ హజ్రత్ సోఫీ అల్హాజ్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ షాహ్ కంలియా సైలాని చిస్తీ ఖాద్రి (ఖాదర్ బాబా శైలాని) వారసులు అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాల ప్రకారం ఈ జాతరను కొన సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈద్గా గడి రోడ్డులో ఉన్న ఖాన్ ఖాదిరియా జహీరాబాద్ లో శనివారం మధ్యాహ్నం నమాజ్ ప్రార్ధన తర్వాత దర్గా ప్రాంతాన్ని అలంకరించి, బాద్ నమాజ్ ( సాయంత్రం ప్రార్ధన) తర్వాత ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి 8 గంటల నమాజ్ తర్వాత పూజా, ప్రార్ధన, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. సోఫీ షేఖ్ మహమ్మద్ హాజీ అలీషా ఖమిలియా శైలాని చిస్తీ ఓ ఖదిరీ ఆధ్వర్యంలో ఇషా తర్వాత రాత్రి 10 గంటల నుండి ఖవ్వాలి ఉంటుందన్నారు. బుధవారం ఉదయం ఖురాన్ పఠనం పూర్తి చేసి దర్గా పై పుష్పాలు అలంకరించడంతో జాతర ఉత్సవాలు ముగించ బడుతాయాన్నారు. ఇట్టి జాతర ఉత్సవాల్లో బంధువులు, మిత్రులు, సాధువులు, భక్తులు అందరూ హాజరు కావాలని కోరారు.

## పెట్రోల్ పంపు లో డీజిల్ బదులుగా నీళ్లు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 19( మన వార్తా ప్రతినిధి)**

పెట్రోల్ పంపులో వినియోగదారులు నిలువు దోపిడీకి గురి అవుతున్నారు పెట్రోల్ పంపు ల పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా పెట్రోల్ పంపులు నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు, మండల పరిధిలోని గవలపల్లి చౌరస్తాలోని ఎచ్ పి పెట్రోల్ పంపు లో డీజిల్ కు బదులుగా నీరు కలిపిన డీజిల్ రావడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, లక్షలాది రూపాయలు వెచ్చించి వాహనాలను కొనుగోలు చేసి పంపుల్లో కల్తీ పెట్రోల్, డీజిల్ రావడంతో వాహనాలు చెడిపోతున్నాయని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, శుక్రవారం మండల పరిధిలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన యాదగిరి తన ట్రాక్టర్ లో గవలపల్లి చౌరస్తాలోని హెచ్పి పెట్రోల్ పంపు లో వెయ్యి రూపాయల డీజిల్ పోయించుకున్నాడు అక్కడ నుండి వెళ్లి ట్రాక్టర్ నుండి డీజిల్ తీయగా అట్టి డీజిల్ లో నీరు కలిసి ఉంది తిరిగి పంపు వద్దకు వచ్చి యాదగిరి ఆందోళనకు దిగాడు దీంతో నిర్వాహకులు తిరిగి ట్రాక్టర్లు డీజిల్ పోసి ట్రాక్టర్కు ఏమైనా అయితే మరమ్మతులు నిర్వహిస్తామని హామీ ఇవ్వడంతో వెళ్లిపోయాడు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పెట్రోల్ బంకులపై విచారణ జరిపి కల్తీ పెట్రోల్ డీజిల్ రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మండలంలోని వివిధ గ్రామాల వాహనదారులు కోరుతున్నారు,

## సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన...



**-కార్యక్రమంలో పాల్గొన చేవెళ్ల ఎంఎల్ఏ కాలే యాదయ్య మరియు ఎలాగంటి మధుసూదన్ రెడ్డి..**

**చేవెళ్ల నియోజకవర్గం సెప్టెంబర్ 19:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో సీసీ రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన చేసిన కాలే యాదయ్య,రంగా రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య,మాజీ సర్పంచులు మహేందర్ గౌడ్, రవీంద్ర నాయక్,చేవెళ్ల స్వామి,వేమారెడ్డి, యాదయ్య,రాహుల్, ప్రభాకర్ రెడ్డి,కిషోర్ మాధవ్ రెడ్డి,శేఖర్,గౌరీ,రాఘువేందర్, శ్రీనివాస్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దసరా సెలవల్లో ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్పీ నరసింహ



**మన వార్త సెప్టెంబర్ 19(కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)**

దసరా పండగ సందర్భంగా సొంత గ్రామాలకు, బంధువుల ఇండ్లకు వెళ్లేవారు దొంగల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు సూచించారు. సెలవల్లో వెళ్లేటప్పుడు ఇళ్లలో విలువైన వస్తువులు ఉంచవద్దని, తాళం వేసి వెళ్లేవారు సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా విద్యుత్, గ్యాస్ వంటి వాటిని చూసుకోవాలని, ప్రయాణాలకు వెళ్లేవారు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని ఆయన ప్రజలకు సూచించారు.

## నన్ను ట్రోల్ చేసి ఫేమస్ చేసింది బీఆర్ఎస్ నాయకులే...



**-బిఆర్ఎస్ ప్రత్యేక నాయకులకు ధన్యవాదాలు...**

**-భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** హైదరాబాద్ గాంధీభవన్ లో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేను మాట్లాడిన దాంట్లో కొంత భాగం తీసి ప్రచారం చేస్తున్నారు. నాపై ట్రోల్ చేస్తే భయపడి సైలెంట్ ఉంటానని బీఆర్ఎస్ నాయకులు భ్రమపడుతున్నారు. నేను ఒక్కరోజు ప్రెస్ మీట్ పెడితే బీఆర్ఎస్ సోషల్ మీడియా 3 రోజులు ప్రచారం చేస్తోందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఏ సంవత్సరం ఎన్ని నీళ్ళు వాడారో వివరాలు పట్టుకుని రండి. బనక చర్ల ప్రాజెక్టుపై కొన్ని రోజులు డ్రామా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేస్తోందని హరీష్ రావు ఏక పాత్రాభినయం చేశాడు. హరీష్ రావు ఏకపాత్రాభినయం పనిలేదు కాబట్టి వినోద్ రావును తెరపైకి తీసుకువచ్చారు. బనకచర్ల విషయంలో చంద్రబాబును బూచిగా చూపించారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల , ఆల్మట్టి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వంగా లేదు. పోతిరెడ్డి పాడుకు గండి కొట్టడానికి సహకరించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. కృష్ణా నీళ్లను ఏపీ ప్రభుత్వం తరలించుకు పోతుంటే పదేండ్లు కేసీఆర్ ఎందుకు సైలెంట్ గా ఉన్నారు..అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

## మహిళలకు ఆరోగ్యం పైన అవగాహనా కార్యక్రమం



**చేవెళ్ల సెప్టెంబర్ 19. మన వార్త ప్రతినిధి**

వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీసీటి వారి సహకారంతో ఈ రోజు కమ్మెట గ్రామంలోని మహిళలకు మరియు గర్భిణీ స్త్రీ లకు మరియు చిన్న పిల్లల తల్లులకు ఆరోగ్యం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రొమ్ము కాన్సర్ మరియు గర్భశయం ముఖాద్వారా కాన్సర్ మరియు ఇతర ఆరోగ్య విషయాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారుగా రెండు కార్యక్రమలలో 30 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్స్పున్ ఫౌండేషన్ సిఎస్ఆర్హెడ్ శ్రీమతి కె. సురేఖ, కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పీసీటి మరియు వెలస్పున్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన ప్రభుత్వ విప్...



**-ప్రభుత్వ ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో శుక్రవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య పర్యటించి వాళ్ళు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి..సిసి రోడ్లను ప్రారంభించారు. సాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం శారాజిపేట చెరువు అలుగును పరిశీలించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అటు నుంచి నేరుగా తూర్పు గూడెంలో సిసి రోడ్లు పీర్ల కొట్టండి ప్రారంభించి.. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉత్తీర్ణైన విద్యార్థులకు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది.

# నైతిక విలువలతోనే వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది..



**-కంటి వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** నైతిక విలువలతోనే వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని జమ్మికుంట పట్టణ ప్రముఖ కంటి వైద్యులు సీ హెచ్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ మదర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తమ గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోని మంచి ప్రయోజకులు కావలన్నారు. దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమాజాభివృద్ధికి పాటు పడాలన్నారు. అలాగే రిటైర్డు అధ్యాపకులు సి మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయి కి ఎదుగాలన్నారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. మల్లికార్జున్ లను కళాశాల అధ్యాప కులు శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్, డాక్టర్ ఓదేలు కుమార్, అకడమిక్ కో - ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్ , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, డా, మాధవి, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మమత,, డా.రవిప్రకాష్. డాక్టర్ సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, శివకృష్ణ, రవీందర్, ప్రశాంత్ , అరుణ్ కుమార్ , సాయి విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా పల్లవి కిడ్స్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు



**-బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక..**

**చేవెళ్ల : సెప్టెంబర్ 19 మన వార్త ప్రతినిధి**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లవి కిడ్స్ పాఠశాల పసుపులో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల యాజమాన్యం అందరూ విద్యార్థులతో కలిసి రంగు రంగుల పూలను పేర్చి బతుకమ్మను అలంకరించారు.కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణలో పూలను పూజించే సంప్రదాయమైన పండుగ బతుకమ్మ అని కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఘనంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జరిగిన ఘటనపై విచారణ జరపాలి

**-ధన దోపీడీపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల భద్రతపై లేకపోవడం సిగ్గుచేటు..**

**-ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాధిత విద్యార్థి వైద్య ఖర్చులు యాజమాన్యమే భరించాలి..**

**-ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ డిమాండ్..**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 19, మనవార్త.**

నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదవుతున్న విద్యార్థిని తోటి విద్యార్థులు చిత్రహింసలు పెట్టి బర్త్ డే బంప్స్ పేరిట ప్రయివేటు పార్ట్స్ పై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని, ఢిల్లీ పబ్లిక్




స్కూల్ యాజమాన్యంకు ధన దోపీడీపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భద్రతపై లేకపోవడం సిగ్గుచేటని నిరసిస్తూ, దాడి ఘటనపై పోలీసులు, విద్యాశాఖ అధికారులు నిష్పక్షపాతంగా పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న బాలుడు గత నెల ఆగస్టు 29న బాలుడు పుట్టిన రోజు సందర్భంగా ప్రతి రోజు మాదిరిగానే 29న కూడా స్కూల్ కి వెళ్లినట్లు విద్యార్థి తల్లిదండ్రులు పన్నాల సునీత, బోర్రా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. స్కూల్లో మధ్యాహ్న సమయంలో తమ కుమారుడు రిశాంత్ రెడ్డి స్నేహితులు బర్డే బంప్స్ అనుకుంటూ ఇష్టం వచ్చినట్టు కొట్టి, తన్ని, మర్మాంగాలపై మోకాలితో తన్నడంతో తీవ్ర నొప్పితో తమ కుమారుడు కింద పడిపోయినట్టు తెలిపారు. తమ కుమారుడి మర్మాంగాల నుండి రక్తం కారడంతో నొప్పి అని క్లాస్ రూంలో జరిగిన విషయాన్ని వైస్ ప్రిన్సిపల్ కు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయాన్ని గమనించిన ఇన్చార్జి, వైస్ ప్రిన్సిపాల్ ఆలస్యంగా ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలుడిని పరీక్షించిన డాక్టర్లు వేరే ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థి వృషణం దెబ్బతిన్నట్టుగా నిర్ధారించి, శస్త్ర చికిత్స కోసం బంజారా హిల్స్లోని కేర్ ఆసుపత్రికి పంపినట్టు తెలిపారు. కానీ తమ బాలుడి విషయంలో స్కూల్ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని వారిపై చర్యలు తీసుకోవాలని నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం చైర్మన్, సంబంధిత సెక్షన్ ఆఫీసర్, విద్యార్థిని గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. వ్యవస్థలను తప్పుదోవ పట్టించడం,ఈ ఘటనపై పోలీసులను తప్పుద్రోవ పట్టించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మల్క కొమురయ్య పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాధిత విద్యార్థి వైద్య ఖర్చులు యాజమాన్యమే భరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు,శేఖర్,రాకేష్ ,ప్రభు, శ్రీకాంత్,ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, అజీమ్ పాషా, సమీర్,సోను,షాబాజ్, ఇర్ఫాన్, రాజేష్, విజయకుమార్, ఆకాష్, అజయ్, స్వాజిత్, జీవన్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి..రెండు లక్షలు ఉద్యోగ హామీ అమలు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీని పూర్తిగా అమలు చేయాలని అదేవిధంగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలు భారతీయ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సంవత్సరంన్నరపూర్తవుతున్న ఇచ్చిన ఆమెని పూర్తిగా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని మరిచించారు యూత్ డిక్లరేషన్ ప్రకటించిన ఏ ఒక్కటి పూర్తిగా మలకాదులు కాలేదు కేవలం 60 వేలు మాత్రమే భర్తీ చేశారు. ప్రతి నిరుద్యోగ యువతకి ఉద్యోగం వచ్చేంతవరకు నాలుగువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామనీ ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. అదేవిధంగా గ్రూప్స్ పరీక్షలు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది మరోవైపు టీజీపీఎస్సీ కూడా నోటిఫికేషన్ల విడుదలలో, పరీక్షల నిర్వహణలో పూర్తి వైఫల్యం చెందింది. గ్రూప్ 1పరీక్షను పలుమార్లు వాయిదా వేయడం ద్వారా నిరుద్యోగులు తీవ్ర ఆవేదంలో ఉన్నారు. గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా తీవ్ర వైపల్లించింది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రెయంబవులు కష్టపడే చదువుకున్న వారికి పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోవడం మూలంగా వారికి తీవ్ర నష్టం జరుగుతుంది. టీజీపీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు టీజీపీఎస్సీ బాధ్యత రాహిత్యం అన్నారు మూలంగా నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని అన్నారు పరీక్షలను నాణ్యతగా పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులతో చర్చించి మార్గ నిర్దేశం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యూపీఎస్సీ తరహా పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పుడు దాన్ని పట్టించుకోవడం లేదు. పరీక్షల నిర్వహణను గాలికి వదిలేసిన ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. అనంతరం డ్రగ్సు గంజాయిలను అరికట్టాలని స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ నాయకులు మధు విజయ్ అమల వీరబాబు జగన్ సంతోష్ రఘు శశి సిందుజా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి: డీఈఓ రమేష్ కుమార్



**సెప్టెంబర్ 19 మన వార్తా ప్రతినిధి**

విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఇష్టమైన ఆటలో రాణించాలని, ఆ విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన శిక్షణను అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో కల్వకుర్తి మండల స్థాయి పాఠశాల క్రీడలను శుక్రవారం డిఇఓ రమేష్ కుమార్ ప్రారంభించారు. వాలీబాల్, పుట్‌బాల్, కబడ్డీ మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విద్యార్థులను అభినందించి క్రీడలను డిఇఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు, యువకులకు విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. కబడ్డీ ,వాలీబాల్, పుట్‌బాల్ క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లావ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు పలు క్రీడాంశాల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటే విధంగా మెళకువలు పాటించాలన్నారు. నేటి కాలంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ఆరితేరాలన్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాలు ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలో క్రీడా రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం వాలీబాల్, పుట్‌బాల్, కబడ్డీ క్రీడా పోటీలను, డీఈవోరమేష్ కుమార్ అధికారులతో కలిసి ఆటను ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యోదయా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థ హాస్టల్ లో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యేబూసీ ఆర్యన్ కౌశిక్, అకాడమీక్ డైరెక్టర్ యేబూసీ మహాలక్ష్మి సమక్షంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పులతో బతుకమ్మలు పేర్చి,అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ తెలంగాణలో తొమ్మిది రోజులు పూలను పూజించే అత్యంత గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని చెప్పారు. ఏదైనా పండుగా,పూజ అయితే పూలతో పూజిస్తారు. కానీ పూలను పూజించే పండుగ బతుకమ్మ పండుగ, అన్ని పండుగలతో పాటు పతికమ్మ పండుగ ను మా పాఠశాలలో ప్రతీ సంవత్సరం అత్యంత వైభవంగా జరుపుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యక్షులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులు ఆందోళన...



**జమ్మికుంట, సెప్టెంబర్ 19( మన వార్త ప్రతినిధి):**

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని ఆందోళన నిర్వహించారు .ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల .రాజయ్య మాట్లాడుతూ రైల్వేలో కనీస వేతనాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే 8వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2026 జనవరి నుండి వేతన పే కమిషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బి. శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ సెక్రటరీ బీసముండయ్య, రమేష్ యూత్ కన్వీనర్ పి. కుమారస్వామి మరియు కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఓజీ ప్లానింగ్ అదరహో..



ఈ మధ్య పెద్ద సినిమాల రిలీజ్ ప్లానింగ్ సరిగా లేకపోవడం వల్ల వాటి ఓపెనింగ్స్ విషయంలో కొంత ఇబ్బంది తప్పడం లేదు. సెన్సార్ చేయించడంలో ఆలస్యం చేస్తున్నారు. అలాగే అదనపు రేట్లు, షోల కోసం ప్రభుత్వాల నుంచి జీవోలు తెప్పించుకోవడంలోనూ ఆలస్యం అవుతోంది. దరఖాస్తు ఆలస్యంగా చేస్తున్నారా.. అక్కడ ప్రభుత్వాల వైపు నుంచి ఆలస్యం జరుగుతోందా తెలియడం లేదు కానీ.. చాలా సినిమాలకు రిలీజ్‌కు రెండు మూడు రోజుల ముందు వరకు క్లియరెన్స్ రావట్లేదు. దీంతో బుకింగ్స్ బాగా లేటుగా మొదలు పెడుతున్నారు. దీని వల్ల జనాల సమయం వృథా అవుతోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా కోత పడుతోంది. అదనపు రేట్లు, షోల వల్ల వచ్చే ప్రయోజనం కూడా దెబ్బ తింటోంది. హరిహర వీరమల్లు, వార్-2, కూలీ.. లాంటి క్రేజీ సినిమాల విషయంలో వాటి మేకర్స్ ఇలాగే ఇబ్బంది పడ్డారు. ఐతే టాలీవుడ్ నెక్స్ట్ బిగ్ రిలీజ్ 'ఓజీ' మేకర్స్ మాత్రం ఆ తప్పు చేయలేదు. ఈ సినిమాకు ఏపీలో వారం ముందే రేట్లు, షోలకు సంబంధించిన జీవో వచ్చేసింది. డిస్ట్రిబ్యూటర్లు చాలా ముందుగానే ప్రిమియర్స్‌కు సన్నాహాలు చేసుకుంటున్నారు. మిగతా షోలకు కూడా పర్ఫెక్ట్ ప్లానింగ్ జరుగుతోంది. తెలంగాణలో అదనపు రేట్లు, షోలకు అనుమతులు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. చారిత్రక నేపథ్యం ఉన్న సినిమా అనే కారణంతో 'వీరమల్లు'కు ఛాన్స్ ఇచ్చారే తప్ప.. 'ఓజీ'కి ఆ అవకాశం ఉండకపోవచ్చు.

# లెజెండరీ స్టార్లను

## ఇలా గుర్తు చేసుకోవాలి



ఇప్పటి ట్రెండ్ ఎలా ఉందంటే రీ రిలీజులకు సైతం రెగ్యులర్ టికెట్ రేట్లు పెట్టి దోచేసుకుంటున్నారు. కొందరైతే ఇంకో మెట్టు పైకెక్కి నూటా యాభై రూపాయలు ఉన్న చోట ప్రభుత్వ గరిష్ట పరిమితి ఉంది కదాని రెండు వందల దాకా పెట్టేసి అభిమానుల ఎమోషన్లను క్యాష్ చేసుకుంటున్నారు. ఈ మధ్య ఆర్టిసి క్రాస్ రోడ్స్ లో ఇదో నిత్య కృత్యంగా మారిపోయింది. అందుకే సామాన్య ప్రేక్షకులు మాకొద్దు ఈ పాత సినిమాలంటూ యూట్యూబ్, ఓటిటిలో చూసుకుంటున్నారు. ఇది గుర్తించారు కాబోలు అక్కినేని ఫ్యాన్స్ ఒక మంచి ఆలోచన చేశారు. అక్కినేని నాగేశ్వరరావు గారి 101వ జయంతి సెప్టెంబర్ 20 అంటే శనివారం వస్తోంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్ ని ఎంపిక చేసిన ప్రధాన నగరాల్లో ఉచితంగా ప్రదర్శించబోతున్నారు. వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాల్లో పైసా ఖర్చు లేకుండా ప్రేమాభిషేకం, డాక్టర్ చక్రవర్తి లాంటి క్లాసిక్స్ ని చూసేయవచ్చు. బుక్ మై షోలో చేసుకున్నా ఎలాంటి రుసుము ఉండదు. లేదా నేరుగా థియేటర్ కు వెళ్లినా ఫ్రీగా కుర్చీలో కూచుని చూసేయడమే. అక్కినేని ఫ్యాన్స్ ఎప్పటికీ మర్చిపోలేని ఆణిముత్యాల్లాంటి సినిమాలవి. ముఖ్యంగా ప్రేమాభిషేకంకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. నలభై సంవత్సరాల పాత సినిమా అయినా సరే పాటలు ఇప్పటికీ వినగానే ఊపేస్తాయి. ఇలాంటి ప్రదర్శనలు మొదటిసారి కాదు. గతంలో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన నటించిన మూడు వందల పైచిలుకు సినిమాలను రోజుకు ఒకటి చొప్పున గుంటూరు పెమ్మసాని థియేటర్ లో ఏడాది పాటు వేశారు.

# స్టార్ హీరో సినిమా ఆఫర్ అయినా

## పాత్ర నచ్చకపోతే చెయ్యను



రీసెంట్‌గా 'హృదయపూర్వం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్న హీరోయిన్ మాళవిక మోహనన్.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పెద్ద సినిమాల్లో కాదు.. పాత్ర బలంగా ఉన్నా సినిమాలు చేయాలని ఉందటూ చెప్పుకొచ్చింది. 'ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మొదట్లో ఎవరైనా స్టార్ హీరోలు, స్టార్ డైరెక్టర్స్ సినిమాలో చాన్స్ వస్తే చేయాలి అనుకుంటారు. అలా చేస్తే కెరీర్‌లో తొందరగా ఫేమ్ వస్తుందని భావిస్తారు. కానీ కాలక్రమేనా ఆ ఆలోచనలో మార్పు వస్తుంది. నేను మొదట్లో అలాగే అనుకునే దాన్ని. కానీ ఇప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో గుర్తిండిపోయే పాత్రలు చేస్తూ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి అనుకుంటున్నా. పెద్ద సినిమాలో ఆఫర్ వస్తే జాయిన్ కావచ్చు కానీ.. అది గుర్తింపు లేని పాత్ర అయితే ప్రేక్షకులు మనల్ని అంగీకరించరు. అందుకే అవకాశాలు రావడం కాస్త ఆలస్యం అయినా మంచి కథ ఎంచుకుని, స్ట్రాంగ్ పాత్రతో ప్రేక్షకులను అలరించాలి అనుకుంటున్నా. బాలీవుడ్‌లో కూడా అలాంటి కథలనే ఎంచుకునేందుకు ప్రయత్నిస్తున్నా' అని తెలిపింది మాళవిక. ప్రజెంట్ మాళవిక మోహనన్ చేతిలో ప్రభాస్ 'రాజాసాబ్', కార్తీ 'సర్దార్ 2' వంటి చిత్రాలు ఉన్నాయి.

# జూనియర్ షారుఖ్ కోసం బాలీవుడ్ కదిలొచ్చింది



కొన్నేళ్ల క్రితం మాదకద్రవ్యాల కేసులో ఆర్యన్ ఖాన్ ఇరుక్కున్నప్పుడు షారుఖ్ ఖాన్ పడ్డ నరకం అంతా ఇంతా కాదు. వారసుడిగా తన లెగసిని మోస్తాడనుకున్న టైంలో పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగడం అభిమానులను కలచి వేసింది. తర్వాత దాన్నుంచి బయటికి రావడం, కథ సుఖాంతం కావడం వేరే సంగతి. తాజాగా ఆర్యన్ ఖాన్ దర్శకత్వం వహించిన బాడ్స్ అఫ్ బాలీవుడ్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు వచ్చింది. మొత్తం ఏడు ఎపిసోడ్లు, ఒక్కొక్కటి నలభై అయిదు నుంచి యాభై నిమిషాల నిడివితో ప్రేక్షకుల సమయాన్ని పెద్ద ఎత్తున డిమాండ్ చేసింది. ట్రైలర్ మీద మిక్స్డ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. కంటెంట్ ఎలా ఉందనేది కాసేపు పక్కనపెడితే బ్యాడ్స్ అఫ్ బాలీవుడ్ కోసం నిన్న వేసిన ప్రీమియర్ కు తారాలోకం మొత్తం కదిలి వచ్చింది. దాని తాలూకు వీడియోలతో సోషల్ మీడియాలో సందడి కనిపించింది. ఈ సిరీస్ లో పెద్ద స్టార్లు క్యామియోలు చేశారు. సల్మాన్ ఖాన్, రన్బీర్ కపూర్, రాజమౌళి, అమీర్ ఖాన్ అలా తళుక్కున వచ్చి వెళ్లిపోయే అతిథులుగా బాగానే సందడి చేశారు. ఇదంతా షారుఖ్ కోసమేనని వేరే చెప్పనక్కర్లేదు. కింగ్ షూటింగ్ లో చేయి విరగొట్టుకున్న షారుఖ్ ఇంకా బ్యాండేజ్ తోనే తిరుగుతున్నాడు. కీలకమైన సమయంలో గాయం కావడం ఫ్యాన్స్ కి బాధ కలిగించినా సిరీస్ అయితే రిలీజైపోయింది. ఇక బ్యాడ్స్ అఫ్ బాలీవుడ్ విషయానికి వస్తే ఆర్యన్ ఖాన్ ఒక దర్శకుడిగా తనలో విషయముందని ఋజువు చేసుకున్నట్టు ఉత్తరాది రివ్యూలు స్పష్టం చేస్తున్నాయి.

# సింధు, సాత్విక్ జోడీ దూకుడు..

## క్వార్టర్ ఫైనల్స్‌కు క్వాలిఫై



భారత స్టార్ క్రీడాకారిణి పీవీ సింధు చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో హవా ప్రదర్శిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన రెండో రౌండ్‌లో సింధు 21-15, 21-15 తేడాతో థాయిలాండ్‌కు చెందిన పోర్న్‌పావీ చౌచువాంగ్‌ను చిత్తు చేసింది. 41 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో తొలి గేమును చాలా అలవోకగా గెలిచింది. అయితే, రెండో గేములో మాత్రం ప్రత్యర్థి నుంచి కాస్త పోటీ ఎదుర్కొంది. 13-13 తర్వాత దూకుడు పెంచి రెండో గేముతోపాటు మ్యాచ్‌నూ సొంతం చేసుకుంది. రెండో గేములో సింధు బలమైన కొరియా షట్లర్ యాన్ సె యంగ్‌ను ఎదుర్కొంటుంది. యాన్ సె యంగ్‌తో ఇప్పటివరకు 7 సార్లు తలపడితే అన్నింటా ఓడింది. మరి, ఈ సారైనా కొరియా ప్రత్యర్థిపై సింధు పై చేయి సాధిస్తుందో చూడాలి. పురుషుల డబుల్స్‌లో భారత జంట సాత్విక్-చిరాగ్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. రెండో రౌండ్‌లో సాత్విక్ జోడీ 21-13, 21-12 తేడాతో చైనీస్ తైపీకి చెందిన వాంగ్ చి లిన్-చియు హ్సియాంగ్ చీహ్ జంటను ఓడించింది. స్పష్టమై ఆధిపత్యం ప్రదర్శించిన భారత షట్లర్లు కేవలం 33 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించారు. క్వార్టర్స్‌లో చైనా జంట రెన్ జియాంగ్ యు-క్సీ హౌనాన్‌లతో తలపడనుంది

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com